# సుజాత

కాటూరు రవీంద్ర త్రివిక్రమ్



చింకిచాపమీద పరచిన పాతచీరమీద ఆ మరచి నిద్రపోతున్నాడు ఏడాది నిండిన బాబు -

"పసివాడికి కంటినిండా నిద్ర వరం!" వయసు అధికమౌతున్న కొద్దీ, సమస్యల బరువు పెరుగుతున్నకొద్దీ, చీకాకులు చుట్టుముడుతున్నకొద్దీ కమ్మటి నిద్ర కంటికి దూరమౌతుంది.

నిద్రలో అమాయకంగా, ఆనందమంతా గూడు కట్టుకున్నట్లు నవ్వుతున్నాడు బాబు...అసూయ కలిగింది. నేనలా ఎప్పుడన్నా నవ్వగలిగేనా! ఆ వయస్సులో, ఆ తెలియనితనంలో నవ్వేనేమో...గుర్తు రాదిక!

'సుజాత'కి వంటింట్లోంచి విముక్తి కలిగినట్లు పమిటకి చేతులు తుడుచుకుంటూ వచ్చింది. అదే నాకు నచ్చదు. ఏ అత్తరు, సెంటువాసనలతోనో అలరారవలసిన ఆ చీరని-కారంగొట్టు, ఉల్లిపొగరు ఆశ్రయించడం ఎంత బాధాకరం!

ఆ చేతుల్ని ఏ టవల్‌కో, పాతగుడ్డకో తుడుచుకుంటే ఆరోగ్యము, ఆనందమే మరి! సరిగా మండని కట్టెలతో, గిన్నెకు నిండని బియ్యంతో, పాకకళా ప్రావీణ్యానికి పరీక్షగా నిలిచే చవకబారు కూరలతో సతమతమయ్యే 'సుజాత'కి నేను చెప్పే ఆరోగ్యసూత్రాలుగానీ, ఆనందానికి చిట్కాలుగాని ఎక్కడ జ్ఞాపకం ఉంటాయి?

'ఏమిటి ఆలోచిస్తున్నారు?' గోడకి జేరగిలబడిన నా సరసనే ఆసీనురాలౌతూ ప్రశ్నించింది సుజాత.

'ఏమీ లేదు ...' అన్నాను నవ్వేస్తూ. నేను చేసిన ఆలోచనసంతా బైటపెట్టే ధైర్యం లేకపోయింది. ఏమీ లేదు. విని 'జాలి'గా నవ్వుతుంది. ఆ 'జాలి'ని నేను భరించటం కష్టం.

'సుజాతా! నాకు 'అర్ధాంగి'గా వచ్చే సమయంలో యీ దారిద్ర్యాన్ని ఎప్పుడన్నా ఊహించావా?' ఉన్నట్లుండి హఠాత్తుగా అడిగేను. యీ ప్రశ్న.

'ఏమిటండీ మీ పిచ్చిప్రశ్నలు? ఎవరు ఊహిస్తారు? పతిననుసరించే ప్రతిసతీ స్వర్గసౌఖ్యాల్నే ఊహించుకుంటుంది. తియ్యటికలల్నే కంటుంది కానీ, కాలం కడుఘోరంగా దాని రుచిని హరించినపుడు కాస్తో, కూస్తో బాధచెందడం సహజం. మన కాళ్లో ముల్లుదిగితే 'కుయ్యో' మనకుండా ఉండగలమా? వివేకం కలిగినవాళ్ళం కాబట్టి తట్టుకొంటాం, కోలుకోవటానికి ప్రయత్నిస్తాం... బెంగటిల్లి బెదిరిపోతే ప్రయోజనమేమిటి?'

నిట్టూర్చేను. 'స్త్రీకి 'హరివిల్లు'లోని రంగుల మాదిరి - సఖి, సుందరి, సతి, సుకుమారి, సుభాషిణి, సుశీల, సుమతి - అనే ఏడు లక్షణాలుండాలిట! ఇంద్రధనుస్సులోని రంగులన్నీ విలక్షణంగా కంటికి తోచనట్లే సామాన్యస్త్రీలలో కొన్నిగుణాలు గుప్తంగా ఉండిపోతాయిట. కానీ, నీలో ఏ ఒక్కటీ మరుగున పడలేదనిపిస్తుంది సుజాతా!'

'చాల్లెండి మీ పొగడ్తలు! మన ఆకలిని సగం తీరుస్తున్నవివే. ఒకరి గొప్పని ఒకరు ప్రశంసించుకుంటూ కూర్చోవటం జీవితం కాదు. మనం పొందిన గతానుభవాల అద్దాల్లోంచి-ఆరంగులలోంచి ఆయా కోణాల్ని నిశితంగా పరిశీలించటం నేర్చుకోవాలి. అప్పుడే మరి కళ్ళకి ఆకర్షణలుగా భ్రమపెట్టే వికర్షణల నిజరూపం నగ్నదర్శనమిస్తుంది..'

'నువ్వెంత డొంక తిరుగుడుగా చెప్పినా, నీవు ఏమని ఉద్దేశించావో నాకు తెలుస్తునే ఉందిలే సుజాతా! ఎందుకలా 'ఇండైరెక్టు'గా చెబుతావ్? నేనేం బాధపడనులే.' అనదల్చింది మొహాన అనేసేను.

'డొంకతిరుగుడుగా అన్నా సూటిగా అన్నా యిందులో అర్థంకాని విషయం మటుకు ఏముంది? ఉన్నది గదాని 'రేపు'ని మర్చిపోయి దర్జాగా వెలగబెడతాం. లేనినాడు లేదని ఏడుస్తాం అందుకే ముందుచూపు అవసరమంటాను....'

'ఉండదు సుజా! ఆ సమయంలో మిన్నూ, మన్నూ కనిపించదు. లేకపోతే నిక్షేపం లాంటి ఉద్యోగాన్నెందుకు కాలదన్నుకుంటాను. ఆస్తి అన్నం పెడుతుందన్న పనికిరాని ధీమాతో, వశెరగని దర్జాతో హారతి కర్పూరానికి నిప్పెందుకు పెడతాము!'

నవ్వింది సుజాత.

'సర్వం జగన్నాథం అయిన తర్వాత చింతలు, పశ్చాత్తాపాలు ఉపమానాలూ కొల్లలుగా పుట్టుకొస్తాయి. దానిదేముంది గానీయండీ, సండే కేట్స్‌లో స్టెనోగ్రాఫర్ పోస్టు ఖాళీగా ఉందిట.'

'అప్లై' చెయ్యమంటారా?' అదే నవ్వుతో అడిగింది.

స్తబ్ధుడ్నయ్యాను.

'ఉద్యోగం...!' నువ్వు ఉద్యోగం చేసి నన్ను పోషిస్తావా సుజాతా?' నాలోని రుధిరం చలన రహితమైంది. పౌరుషం తలెత్తింది.

'అర్థాకలితో, అలవికాని దారిద్ర్యంతో దైహికంగా, మానసికంగా పతనమవటం కన్నా చిక్కబట్టుకుని బ్రతుకు తెరువుకోసం అన్వేషించడం అపరాధమంటారా?'

'ఎత్తిపొడుస్తున్నావ్. అంతేగా!' అసహనంగా అరిచాను. సుజాత మొహం ఎఱ్ఱబడింది. 'ఎందుకలా అపార్థం చేసుకుంటారు? ఏమన్నానని మీకంత ఆగ్రహం? సరే, మనం పెద్దవాళ్ళం. పస్తులకి తట్టుకోగలం. ఏడాది పిల్లడు 'దాని'మాటేమిటి? వాడిని ఆకలితో చంపటం హత్య! హంతకులం మనిద్దరమూను. నేనో, మీరో సంపాదించటం తప్పనిసరి, లేదూ.. చాతకాని ఉపవాసాన్ని ఒప్పుకుందామంటారా? సరేనండి. నాకిదే ఆశ

రణాలయానికో వస్తుగింది యిద్దర కృష్ణలో చూకుదాం, సమస్యలు పరిష్కార కౌశాయి' తీవ్రంగా అంది.

'సుజాత' మొహంలోకి చూడలేక పోయేను. వంశ్ని బలహీనత అంతా ఒక్కస బైట పడ్డట్టు విప్పుత్తవగా కూల బడ్డాను. భిమానం మనస్సుని ఖాళీ చేస్తుండగా తల దిం కున్నాను.

'సుజాత...సుజాతా...' అన్నాను నగా. తల పట్టుకుంటు. వెంటనే 'సుజాత' వైఖరి మార్పు వచ్చింది. సమీపానికి వొచ్చి, నా తల ద మృదువుగా చెయ్యివేసి జుట్టులోకి వేళ్ళు పోని ంది.

"ఓ ప్రక్క మహంకాళిలా కర విలయ నృత్యం చేస్తోంది. ఉద్యోగాలు చేస్త న్నవాళ్ళకే రోజు వెళ్ళమార్చటం దినదినగండంగా ంటోంది ఇంకా మీరు కలబాట్లు, అదారాలు అం గా ఆత్మ వంచన చేసుకుంటే ఎలా? మనం ఆ త్మహత్యకు పాల్పడేటంత పిరికివాళ్ళం కాకూడదు. ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసే ధైర ంతులం కావాలి. వ్యక్తివిచారాన్ని మానం నేను ఉద్యోగం చేసినందువల్ల మీ మగతనా కి వచ్చే చిన్నదనమేమి లేదు. నేనేమి అహం ని కాను. మిమ్మల్ని ఎట్టి పరిస్థితుల్లోనయినా భ ానే గౌర విస్తాను. మీ ఆదరణకే తపిస్తాను. స"

తలెత్తి 'సుజాత' మొహంలోకి సూటిగా చూసేను.

'నన్ను నమ్మండి' అన్నట్లున్నా య చూపులు.

కూన్యంలోకి చూస్తూ 'ఏ యి సుజా' అన్నాను.

తన్మయత్వంతో నా తలని హృదయ కదుము కొని నాకు తెలుసు. మీరు నా మా కాదనరు' అంది

'దాని' కేసి చూసేను. నిద్రలో ఎం కో నవ్వేతున్నాడు. మళ్ళీ కలగటోయిన అసూర ) అణగ దొక్కి నేమకూడ నవ్వేను.

'పసిపిల్లల నవ్వుల్నిచూసి ఆనందిం ని వ్యక్తి గురించి జాగ్రత్తగా ఉండండి' అం పాతక ప్రపంచాన్ని హెచ్చరించిన ఆంగ్ల జ్ఞప్తికి వచ్చేడు— షేక్‌స్పియర్‌

* *

'ఉద్యోగం ఎలావుంది సుజా? ఆఫీసరు మంచివాడేనా?' అలసటగా ఇంటి వచ్చిన 'సుజాత'ని అడిగాను.

'ఎదుటివారి మంచితనం వారిలో ). మన పొలుకలో ఉంది' అం నవ్వుతూ. ) సమాధానం పెద్దగా ఆనంద పరచలేదు నన

'ఇదే 'బాబీ' బాగా ఏడిపించాడు కలి వేసి ందువల్ల అనుకుంటాను' అదమరచి ..కాదు... అని నొంపి నిద్ర పోతున్న 'బాబీ' కే చూస్తు అన్నాను.

పాలు పట్టక పోయేరూ?' నవ్వుతూ డిగింది.

'పాలడబ్బా అయి యిందిగద ' న్నాను.

'సుజాత యింకొవస్తుతూనే ఉండి ప్పట్టుండి 'తేలు కుట్టినట్లనిపించింది దాని అ న్నాను 'సుజాత కేసి ఉక్రోషంగా చూస్తూ 'ని అను కున్నాను.

'సుజాత' పిల్లవాడిని లేపి, హాండ్‌బ్యాగ్‌లోంచి పాలడబ్బా తీసుకొని వంటింటి వైపు వెళ్ళింది.

* *

'బోలెడు చీరలుండగా మళ్ళీ ముప్పై రూపాయలుపోసి యీ టెరికాట్ చీర ఎందుకొన్నావ్?' బాధగా అడిగేను.

మొహం చిట్లించుకుంది 'సుజాత', నా చేతిలోంచి పీలంరంగు చీరని వాపసు తీసుకుంటూ 'చాలా రోజులకి ఒకచీర కొనుక్కోగలిగేను కదా అనుకుంటే మీ అసంతృప్తి ఒకటి. ఈ వెధవచీరలతో ఉద్యోగానికెలా వెళ్ళేది?' చిరాగ్గా అడిగింది. నా మనస్సు చివుక్కుమంది.

వెధవచీర!

సంపాదన లేనపుడు, రోజూ వెళ్ళమార్చేటందుకు వెతలకు లోనయినపుడు, ఆ 'వెధవచీర'నే పట్టుచీరంత ఆప్యాయంగా కట్టుకుంది. తను నాలుగురాళ్ళు తెచ్చే స్థితికి చేరుకోగానే ఆ చీర కట్టుకోవటం చిన్నతనంగా అనిపించింది. విజానికి నాకు మంచిబట్టలే లేవు.

మగవాడు ఆడదాని సంపాదనమీద ఆధారపడితే యిటువంటి అవమానాలను దిగమింగాలనుకుంటాను. హఠాత్తుగా ఒక అనుమానం ఉదయించింది.

మగవాడి సంపాదనమీద ఆధారపడిన ఆడది కూడ యిలాంటి అవమానాలకు లోనవదూ?

ఎందుక్కాదూ? గతాన్ని గుర్తుకు తెచ్చుకున్నాను. 'సుజాత'కి మల్లెలమీద, గులాబీలమీద ప్రత్యేకమైన అభిమానం ఉంది. నా వ్యాపకాల్లో ఇంటికి వచ్చేముందు 'పూలు' తేవాలనే జ్ఞాపకం వుండేది కాదు. ఎన్నిమార్లు తన మనస్సు చిన్నబుచ్చుకుందో!

ఆఫీసులో వచ్చేస్తున్నపుడు 'నీట్‌గా వెళ్ళాలనుకోవటంలో అపరాధం మాత్రం ఏముంది' - అని సద్దిచెప్పుకున్నాను.

* * *

'మీరు అలా ఊరికేనే సోమరిగా ఇంటిపట్టున ఉండక పోతే ఏమన్నా పని కల్పించుకోకూడదూ?' అలసటగా ఆఫీసు నుండి వస్తూ అడిగింది.

'అదిలేకనేగా సోమరిగా ఉండటం' నవ్వుతూ ఎదురు ప్రశ్నించేను

'అబ్బ! నవ్వకండి. నేను నవ్వులాలకి కాదు. సీరియస్‌గా అంటున్నాను.' నేత్రాలను తీక్షణంగా పెట్టి అంది. ఆ చూపులు నా మనసు గుచ్చాయి.

'ఇంతకీ నేను చేయాల్సిన పని ఏమిటి ని భావ్యంలో? వంట వార్పు ఏనా?' ఆవేశంగా అడిగేను.

'ఏం? చేస్తే తప్పా?' తాపీగా ప్రశ్నించింది.

మరుక్షణంలో ఆమె చెంపమీద మెరుపు మెరిసింది. 'రాస్కెల్! యివ్వాళ వంట చెయ్యమంటావ్ రేపు యింకేమన్నా చెయ్యమంటావ్ ఇదన్న మాట నువ్వు చేసేనుష్టి ఉద్యోగ ఫలితం?'

సమాధానమేమీ యివ్వకుండా కందిపోయిన చెంప తడుముకొంటూ వెళ్ళిపోయింది నాకు వెనక నుండి గట్టిగా అరవాలనిపించింది 'ఆ ఉద్యోగం యిక చాలించు' అని. కసిదీరా తిట్టాలనుకున్న వాడిని 'సుజాత' మౌనంతో కిమ్మనలేక పోయేను.

అందుకనే కాబోలు. రెండుచేతులు కలవందే ధ్వని రాదంటారు!

'సుజాత'లో పూర్వానికీ యిప్పటికీ ఏ తేడా కనిపిస్తోంది. తనెన్నటికీ మారనని మాట యిచ్చిన సుజాతేనా యివేళ!

'సుజాత'లో నిజంగా ఏదో మార్పు వచ్చేసింది.

పూర్వం కేవలం గృహిణి. ఆటు తర్వాత 'ఉద్యోగిని - గృహిణి' అయింది. ఇపుడు పత్నీ కేవలం ఉద్యోగినిగా మారిపోదామనుకుంటుందేమో! లేకపోతే భర్తకి వంటిల్లు స్వాధీనం చేసే సాహసం తల పెట్టగలదా? తన మగతనానికీ, అహానికి ఎంత దెబ్బ!!

నా పిడికిళ్ళు బిగుసుకున్నాయి. నెత్తురు మొహంలోకి ఎగచిమ్మింది. ఏ మగాడూ యిలాంటి పరిస్థితికి తల వొగ్గకూడదు. ఆడదానికి సమత్వం యివ్వటం అంటే దానికి భావ్యం ఆత్మగౌరవాన్ని చంపుకోవటం కానాదు. అధిక్యత అంటి అడుగుడుకి మడుగులొత్తాలని కాదు.

ఈ ధోరణే ముదిరితే ఒకనాటికి 'ఆడవారితో సమాన హక్కు'ల కోసం మగజాతి పరితపించే పరిస్థితి దాపురించొచ్చు. ఎవరుచెప్పగలరు అందుకనే ముందు జాగ్రత్తతో ఆత్మరక్షణ చేసుకోవాలి. స్వీయప్రతిష్ఠనీ, గౌరవాన్నీ నిలబెట్టుకోవాలి.

* *

దేనికయినా కాలం కలిసి రావాలనుకుంటాను. గట్టిప్రయత్నం మీద ప్రోత్సాహంతో, ఒక చిన్న ఫరమ్‌లో అసిస్టెంట్ మానేజరు ఉద్యోగం లభించింది. అదొక ఉత్తర దేశస్థునిది. కొంచెం లాభసాటిగా ఉన్నందున మరో ఫరమ్ ప్రారంభించదలచి అందులో మానేజరుగా మన ప్రాంతంవాడిని నియమించే ఉద్దేశ్యంతో ముగ్గురు అసిస్టెంటు మానేజర్లను ఎన్నుకున్నాడు. అందులో నేనొకడ్ని. మాకు ఓ ఆరునెలల దాకా ట్రయినింగు. అందులో చురుగ్గావున్న వ్యక్తిని కొత్త ఫరమ్ మేనేజర్‌గా ఎక్కువ జీతం మీద నియమిస్తాడట. మిగతా వాళ్ళకి ట్రయినింగ్ సదవ జీతం పెంచి అసిస్టెంట్సుగా వేరొక 'ఫరమ్'లో నియోగిస్తాడట.

ఇంతకీ ఫరమ్ మేనేజరు ఎవరోకాదు. వ్యాపారి మా నాన్నగారి మేనత్తకి మనవడు. అందుకే అన్నాను కాలం కలిసిరావాలని. ఆయన నాకు వేరేగా కన్పించమని ఎంతో ఆప్యాయంగా మాట్లాడేడు. ఇంటికి ఆహ్వానించేడు.

మా నాన్నగారి సహాయంవల్లనే తను పై చదువు పూర్తిచేసి ఎమ్. కామ్. యూనివర్సిటీ ఫస్ట్ వచ్చి చక్కని ఉద్యోగం సంపాదించ గలిగినట్లు చెప్పుకున్నాడు. ఆయన కుమారుడనైన నన్ను అవసరానికి ఆదుకోవటం ఆనందం కలిగించిందని ఏమిటేమిటో చాలా చాలా అన్నాడు. కొత్త ఫరమ్‌కి మానేజరుగా నన్నే రికమండ్ చేస్తానన్నాడు!

పెద్దవాళ్ళు ఇటువంటి పుణ్యకార్యాలు, అందులో మా మెనేజరువంటి కృతజ్ఞత గల వ్యక్తులు చేయడం పిల్లల భవిష్యత్తుకి ఎప్పుడో అప్పుడు

అడుగొంటుంది, అవదల్లో అడ్డుపడుతుం

నాన్నగారి ఔదార్యం లాంటి చాల ఏందిని అడుకోగలిగింది, కాని, నాకు మాత్రం కిరాని వైద్యమైపోయింది. నా చదువు బి. కామ్ థర్డ్ క్లాసుతో ఆగిపోయింది. ఐవేజా తెచ్చే విలా పొలకి. వినోదాలకి అర్పణమైపోయింది। ఉన్న ఉద్యోగాన్ని మాట వట్టింపు వచ్చి కాల దన్ను కున్నాను.

దరిద్రుడి చొచ్చెలో చొమ్మలాయి!

చివరకి ఎలాగైతేనేం 'కృషితో నాస్తి దుర్భిక్షం' నిజమైంది. ఆయనకి ధన్య వాదాలు చెప్పుకుని బయట పడ్డాను.

* *

ఇంత జరిగే వరకి నాకూ 'సుజాత' కీ మధ్య 'సైలెంట్ వార్' నడుస్తోంది. ఇంకా రాజీ కు లేదు.

నేను ఉద్యోగం దొరికిందన్న వార్త చె లేదు. చెప్పాలనిపించలేదు.

నా 'కేజో' మహకార్యం సాధించినట్లు, ఎవరెస్టు శిఖరం మీద నిల్చున్నట్లు అనిపించింది. వే వృడు నేనే. పెళ్ళాం చేతుల్లో బానిసను కాను.

ఈ ఊహ పిల్లవాయువులా మనసు కి ఆనందం పొంగించింది. మర్నాడు.

మామూలుగా సింగారించుకుని ఉద్ గానికి తయారైంది సుజాత.

'ఎక్కడికి?' చేతిలో రేజర్ని అలాగే కుని కరుగ్గా ప్రశ్నించాను.

విదావించి నాకేసి చూస్తు 'ఆఫీసుకి' అ .

'అక్కర్లేదు' కళ్ళు ఎర్రబారుస్తు, తీ ంగా అన్నాను.

మరో రెండు నిముషాలు అలాగే కేసి విస్మయంగా చూసింది. నేను మౌనంగా గడ్డం గీసుకోసాగేను. చెంప కొద్దిగా తెగింది. ఆ టికి యా మంటకి తోడై మాట్లాడితే మింగేటట్లు ను.

సుజాత మౌనంగా వంటింట్లోకి వెళ్ళిపో ంది,

నా మొహాన నీళ్ళు జల్లినట్లు. నా హమంతా దెబ్బతిన్నట్లు ఫీలయ్యాను. సుజాత ఆ రోజు వాగ్యుద్ధానికి సిద్ధమై. ప్రశ్నోత్తరాలు గారు చేసుకుని వున్నాను,

చివరకు ఆమె మౌనంతో ఓడించింది ... మౌనంగానే మిగతా పనులు పూర్తయ్యాయి ఆఫీ సుకి వెళ్ళిపోయాను.

అరాత్రి—

వెన్నెల నిండుగా అందంగా పరుచుకుం

ఇంటికొచ్చే వేళకి బాబు నిద్ర పోతున ను. తెల్లచీర మల్లెపూలతో వెన్నెలలో మరో వెన్నె లా నిల్చుంది సుజాత.

(ఎంత లేదన్నా మగ వెధవని!)

దగ్గరగా వెళ్ళాను. సుజాత అలాగే దిరి గుంజ పట్టుకొని చందమామని చూస్తోంది. లో తిరిసిన మల్లెల్ని ఆఘ్రాణిస్తు 'సుజాతా!' అ ను

# ఆమె కథ ముగిసింది

[49 వ పేజీ తరువాయి]

తీసుక వెళ్ళింది.

రిక్షా తీసుకుని ఇంటికి చేరాను ... ప్రక్కగది వైపు దృష్టి సారించాను...ఆశ్చర్యం...గదికి మా తాళం వేసుంది.

'పార్థసారథి' ఖాళీ చేశాడన్నమాట ...! మా యింటి ప్రక్కవాళ్ళు నన్నదే పనిగా చూస్తున్నా రెందుకో...నాకర్థం కాలెదు. కొంపదీసి ... ఈ కాలేజీలో గూడా ఎవర్నో అలాగే మోసం చేసి... పుడాయించలేదుగదా...' అనుమానం తీర్చుకోడా నికి అమ్మవుందిగా ... 'అమ్మా!' ... అంటూ ఒక గావుకేకపెట్టి ఇంట్లోకి ప్రవేశించాను ... అమ్మ ఎదురైంది ... కుశల ప్రశ్నండిగింది ... అందర్నీ పేరు పేరునా అడిగింది...గాని ఎందుకో అమ్మ సంతోషంగా లేదు ... నాకొ ఏదో అను మానం పీకుతోంది ...

'అమ్మా ...మన ప్రక్కగదిలో వున్న లెక్చ రర్ గారేరి? ఎక్కడికి వెళ్ళారు?...కాలేజికా?... వూరుకా?...' అన్నాను. పెట్టె బల్లమీద పెట్టూ!

అమ్మ ఒక్కసారిగా కళ్ళల్లో నీరు నింపుకుంది. 'ప్రసాద్...' పార్థసారధి'గారు విన్నానె సెంట ర్లో స్కూటర్ని ఓ లారీ ఢీకొనడంవల్ల అక్కడి కక్కడే ప్రాణం వదిలారురా! వాళ్ళ బంధువులకు టెలిగ్రాంలు ఇవ్వగావచ్చి ఆయన మృతదేహాన్ని గుడివాడ తీసుకువెళ్ళేరు.

పాపం 'అప్పుడే ఆ మనకు నూరేళ్ళునిండాయి.' అని అమ్మ ఏమేమో చెప్తూంది. నేను మ్రాన్పడి పోయానంతే! తల గిర్రున తిరిగిపోతూంది. సోఫాలో కూలబడ్డాను. అప్రయత్నంగా రెండు కన్నీటికణాలు నా కను కొలుకుల్లోంచి జారిపడ్డాయి, మెల్లగా సోఫాలోంచి లేచి, ఆ గది తాళంచెవి అమ్మదగ్గర తీసుకుని ఆ గది తాళం తీశాను.

గదిలో సామాన్లేమీ లేవు. ఖాళీగా వుంది. పార్థ సారధి లేడు। అది చాలా అశుభ్రంగా వుంది. ఏవో చెత్తకాగితాలు సిగరెట్టుపీకలు ఒకమూల పడివున్నాయి. నా దృష్టి ఆ చెత్తకాగితాలమీద పడింది. దగ్గరకి వెళ్ళాను. కాలితో ఆ కాగితాలను తొలగించి చూశాను. ఏదో నలిగి పోయిన కవరు, అగుపించింది. మెల్లగా తీశాను. లోన ఏదోకాగితం చేతికి తగిలింది. అది కాగితం కాదు, ఏవో చింపి వేసిన ఫొటో ముక్కల తాలూకు' నాకు ఆసక్తి పెరిగింది. క్రింద వాటిని అన్నింటినీ జాగ్రత్తగా పర్చి చూశాను, ఒక ఆకారం తయారైంది. ఆశ్చ ర్యం' ఆమే...ఆమే...అదే 'ఆ మహాలక్ష్మి ఫొటో ఇది. నా అనుమానం తీరింది, అతనే ఇతను. ఇపుడు. నేనేం చేయాలి? అబ్బ! ఎందుకిల్లా జరి గింది. 'మహాలక్ష్మి' కీవిషయం ఎలా మోసుకొని వెళ్ళి చెప్పను? ఆమె ఈ ఘోర వార్తను భరింత గలదా? అసలే జబ్బుమనిషి 'చెప్పగూడదు'

ఎంత పని జరిగింది? ఎంత అన్యాయ.! పాపం 'పార్థసారధి'ని. 'ఛీ!' ఎందుకు నేను అతనిని జాలి దలుస్తున్నాను. అతనికితగిన శాస్తి జరిగింది. భగవంతుడు అతనికి తగిన శిక్షవిధించాడు. అను కున్నాను, నాకు ఒక ప్రక్క అతని మీద జాలి! ఒక ప్రక్క తగిన శిక్ష అనుభవించాడనే భావన స్ఫురిస్తోంది.

కాలభ్రమణ వేగంలో రోజులెమో గడిచాయి. నేనీ విషయం గురించి అక్కయ్యకు రాయలేదు. ఆమె కథ ప్రారంభించా! ఆమె చెప్పినట్లుగా కథ రాస్తున్నాను. పేరు... 'ఆమె కథ ముగిసింది.' నా కథ రాయడం కూడా ముగుస్తుంది, కథలో 'పార్థసారథిని' హత్య చేశాను. 'మహాలక్ష్మి' బ్రతికినట్లుగా మరలా ఎవరినో పెండ్లిచేసుకుని హాయిగా కాలం వెళ్ళబుచ్చినట్లుగా కథముగించాను.

నేను చేసిన దాంట్లో తప్పేమీ నా కగుపించ లేదు. పార్థసారథి నిజంగానే చనిపోయాడు. ఇప్పటికైనా నాకు కథా వస్తువు దొరికినందుకు మహాలక్ష్మిని మనసారా అభినందించాను. 'అబ్బా! ఇలా వూళ్ళో ప్రతి పిచ్చివాడి దగ్గరకు వెళ్ళి వాళ్ళను కదిలిస్తే? తలకొక విషాద గాథ చెప్పిపారేయరూ! ప్రతి ఒక్కరికీ ఒక్కొక్క విషాదగాధ వుండదా! అనిపించింది నాకు కథ పదిసార్లు చదువు కున్నాను. నాకు నచ్చింది, మరిమహాలక్ష్మి చదివి ఏమను కుంటుందో? ఏ మనుకుంటేనాకేం, నాకు కావాల్సింది? 'సెంపో' అంతే!. 'కింగ్ ఆఫ్ ట్రాజెడీ స్టోరీస్' అని ఈ నిశాలాంధ్రలో పరువు ప్రఖ్యాతులు రావడమే.

కథ ఫెయిరుగా రాసుకొని, అమ్మకి విషయం చెప్పి, మళలా విజయవాడ చేరుకున్నాను.

ఇంటికి తాళం వేస్తుంది. అక్క ఆస్పత్రి వెళ్ళుంటుంది. మరి అనురాధైనా లేదే కాలేజీకి వెళ్ళిందేమో? అరే! ఆదివారంగదా! మరి బావయ్యా ఏమో! అబ్బ! చేతిసంచిలో కథల తాలూకు కాగి తాలను తీసుకుని బ్యాగ్ని వరండాలో పెట్టి ఆస్పత్రికి బయలు దేరాను. 'మహాలక్ష్మి' వున్న వార్డులోకి అడుగుపెట్టా! అంతే స్తంభించిపోయా! వార్డులో అక్క, బావ అనూరాధ, డాక్టరు, నర్సులు ఇంకా ఎవరెవరో నిశ్శబ్దంగా నిలబడివున్నారు. విషాదం అంతటా అలుముకొనివుంది, ఆ వాతావరణం నాకుభయాన్ని కల్గించింది. వాళ్ళను నెట్టుకుని ముందుకి వెళ్ళాను. అంతే!. ఆమె! 'మహాలక్ష్మి' పై పూర్తిగా తెల్ల బట్ట కప్పివుంది. ప్రక్కన ఆమె తల్లి. ఒక య్య కుడు బావ అయ్యుండొచ్చు రోదిస్తూ అగుపించా. ఆమె ఇక లేదు. నా కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. ఇక ఆమె కథ ముగిసింది' ఇంక అంతే. ఈ పాపిష్టి కలం అంతకంటె ఇంకేమి వ్రాయలేక టూంది!.

★

సీరియల్

# చీకటి కోణాలు

బోసుబాబు

(గత సంచిక తరువా )

పారిపోలేదు. నిద్రరాలేదు.

...ఆ రాత్రి గడిచిపోయింది.

తెల్లవారింది. నాగరాజు మీద కేసు బకుండానే ఇన్‌స్పెక్టర్ విడుదల చేశాడు.

బస్సుస్టాండు వద్ద పోతరాజు కలిసి డు. కాని నాగరాజు స్నేహితుని ముఖం చూడలే పోయాడు. ఆ ఊరు విడిచి వెళ్ళిపోదామనుకు డు. అది చిన్న పట్టణం కాబట్టి పోలీసులకు చిక్కానని అతడి ఊహ. అంతే తప్ప దొంగ ం తప్పు అన్న భావం అతడిలో జనించలేదు. పోతరాజు. నాగరాజు వాలకం చూచి ఏమి జరిగి వుంటుందో మలభంగానే ఊహించాడు, కాని గతేమిటని

మెత్తగా, మెల్లగా వెనుదిరిగి గుండె మీద తల వాల్చింది.

మరో క్షణంలో చల్లగా తగిలింది క్కా కి.

—కన్నీళ్ళు!

"శ్రీమతీ! ఏడుస్తున్నావా?" త పైకెత్తాను.

"నన్ను క్షమించరూ."... అంది క్కిళ్ళతో.

కరిగిపోయాను. 'క్షమించాను . ం ఏడవకు' అన్నాను నవ్వుతో కన్నీళ్ళు తుడిచి.

'అలా ఎందుకు ప్రవర్తించా సుజా!' అన్నాను అనునయంగా.

'మీకు తెలియదు అసలుసం తి! మీకు కోపం కలిగించటానికే అలా అ వచ్చింది. నా ఫ్రెండ్స్ మీ గురించి చాలా చీద మాటాడ టంతో నేను ఉద్యోగం చేసి మిమ్మ పోషిం చడం ఎంత హీనంగా యీ సమాజం చెలామణీ అవుతుందో అర్థమైంది. అందుకే...

'అందుకే... నా కళ్ళు తెరిపిం వ్. నాలో కోపం రగిలించి, కర్తవ్యం గుర్తు హవ్. లేక పోతే నేను యింకా పోమరిగా, పనికి రానివాడుగా ఉండిపోయేవాణ్ణి.'

'అలా అనకండి! మీరు నాకు ఎ టికి మంచి వారే

ఆహా... అలాగా! అం చిలిపిగా మొహంముడికి వంగాను. చంద్రు మొహం తిప్పేసుకున్నాడెందుకో!

★

మాత్రం ప్రశ్నించలేదు. ఇంతలో బస్సులు రాగా కూలికోసం వెళ్ళిపోయాడు పోతరాజు

నాగరాజులో ఆవేశంతోపాటు విశ్లిష్టత్వం ఎక్కువైంది. తన మీద ఎవరికీ సానుభూతి లేదను కున్నాడు. అందరూ పగబూనారనుకున్నాడు. ఎదిరించినా! దౌర్జన్యం చేసినా తప్పులేదని అతనిభావన. ఏ విధంగా సంచరించాలో, తన కోర్కెలు ఎలా సాధించుకోవాలో తెలియక పోవడమే యిందుకు కారణం కావచ్చు.

ఎదురుపడిన ప్రతివాడిని కసిగానే చూస్తున్నాడు. తనలో జనించిన క్రోధమే ప్రతివారిలోను వున్నట్లు భావిస్తున్నాడు. బస్సు స్టాండు నుంచి దూరంగా పోయి రోడు ప్రక్కనవున్న వంతెన మీద కూర్చు న్నాడు. గంటసేపు గడచిన తర్వాత విసుగుపుట్టి తిరిగి బయలు దేరాడు. అతడికి అంతాఅయోమయం గాను, అగమ్య గోచరంగాను వుంది. పరధ్యానంగా నడుస్తున్న నాగరాజు మోకాలికి ఎదురుగా వస్తున్న రిక్షా చక్రం ఢీ కొన్నది. దెబ్బతగిలింది. అసలే కోపంతో వున్నాడేమో నాగరాజు మరింత ఉగ్రుడై రిక్షావాడిని చాచి చెంపమీద కొట్టాడు. ఇద్దరు రోడుప్రక్క దుమ్ములోపడి కొట్టుకుంటుంటే పది మంది వచ్చి విడదీశారు.

ఖూని చేస్తారా..." రిక్షావాడు బూతులు తిట్టాడు. "అరేయ్, నరికేస్తా... పియ్..." అంటూ నాగరాజు దుమ్ము దులుపుకుంటూ ఎదురుతిట్టాడు కిరాయితోలిరాని నిపని చెబుతానని రిక్షావాడు వెళ్ళిపోయాడు.

ఆ రోజు రాత్రి నాగరాజు పాలోచనగా ఓ హోటల్ ప్రక్కసందులో అరుగుమీద ఒంటరిగా పడుకున్నాడు. పడుకున్న కొద్దిసేపటికి ఆరుగురు వ్యక్తులు అకస్మాత్తుగావచ్చి నాగరాజును చుట్టుముట్టి చేతికొద్దీ బాదేశారు. ఆ దెబ్బలకి ఓర్చుకుంటూనే ఎదురుతిరిగి వాళ్ళమీద కలియబడ్డాడు నాగరాజు. ఒకడిన్నైతే నడుం వాటేసుకుని అరుగుమీద నుంచి క్రిందవున్న మురుగుకాల్వలోకి పడదోశాడు. అప్పటికే ఆ సందులో వెడుతున్న జనం గుమిగూడారు.

ఇంతలో నాగరాజు వెనుక జబ్బమీద కత్తిపోటు పడింది. 'అమ్మా' అని దీర్ఘంగా మూలుగుతూ వెను తిరిగి చూడగా ప్రొద్దున తాను చూచిన రిక్షావాడి కళ్ళు కసిగా కనిపించాయి. రిక్షావాడితోసహా అందరూ పారిపోయారు. కొట్లాట జరిగినంత సేపు అక్కడ గుమికూడిన వారిలో ఏ ఒక్కరూ ముందుకు రాలేదు. ఈ సంఘటన యావత్తు రెండు మూడు నిముషాలలో జరిగిపోయింది. నాగరాజు కళ్ళు తిరిగి తూలుతూ క్రింద పడిపోయాడు.

ఆ సందులో వెళుతున్న పోతరాజు అక్కడే కొట్లాట జరిగిందని తెలుసుకుని ఆగాడు. రక్తపు మడుగులో పడివున్న నాగరాజును చూచి ముందు ఆశ్చర్య పోయాడు. చేతులు గజ గజ వణకాయి. నోటమాట రాలేదు. వెంటనే లేచి ఓ రిక్షాను పిలిచి నాగరాజును దానిలో ఎక్కించి ఆసుపత్రికి తీసుకు వెళ్ళాడు.

రిక్షా కదలగానే అక్కడున్న వారిలో ఇద్దరి మాటలు స్పష్టంగా వినిపించాయి.

"తప్పదియ్యి. ఈ బికారిముండా కొడుకులకి పని పాట లేక యిట్లా కొట్టుకు చస్తారు."

"ఈ వెధవల్నేం లాభం, వీళ్ళను కన్న తల్లి తండ్రులు ఎంతపాపం చేసుకున్నారో!"

"అందుకే దేశమిట్లా తగలడింది ..."

నాగరాజును ఆసుపత్రిలో చేర్పాడు పోతరాజు. మందులు వేసి గాయానికి కట్టు కట్టారు. గాయం ఏమంత పెద్దదికాదు. అయిదు రోజుల చికిత్స అనంతరం అతడు కొద్దిగా తేరుకున్నాడు. పోతరాజు పగటిపూట పనిలోకి వెడుతూ రాత్రిపూట ఆసుపత్రిలో నాగరాజు దగ్గరవుండి సుశ్రూష చేశాడు.

* * *

నాగరాజును ఆసుపత్రి అధికారులు విడుదల చేశారు. ఆరోగ్యం పూర్తిగా కుదుట బడనందువల్ల స్నేహితుని బలవంతంపై నాగరాజు, పోతరాజు యింటికి వెళ్ళాడు.

అది చిన్న పూరిల్లు. ఇరుకు సందులో చివరగా వుంది. ఇంటిచుట్టు పెద ఖాళీస్థలం. దానిచుట్టుముళ్ళ కంచెవున్నాయి తడికల మీద మట్టితో మెత్తిన గోడలు రాలిన గోడల పెచ్చులు, ఎండిన తాటాకు లలో కొన్ని నడికొప్పున లేచి నిలబడ్డాయి, కుడి ప్రక్కనగల తడికలగోడ బరువు మోయలేకక్రుంగి వంగిపోగా మధ్యన లొట్ట పడింది. లొట్టవున్నచోట రెండుకర్రలు పోటీ పెట్టారు, ఇంటిముందు ఓ బాన. రెండు కుండలు వున్నాయి.

పోతరాజు తల్లి పేడ. ఊక కలిపి ముద్దలు కడుతోంటే, చెల్లెలు తట్టలో వాటిని తీసుకెళ్ళి, సందుకు ఎదురుగావున్న ప్రహారీగోడకు పిడకలు